8న తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కోరుకొండ, న్యూస్‌టుడే: తెదేపా నూతన జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఈనెల 8వ తేదీ (ఆదివారం) జరుగుతుంది. రాజమహేంద్రవరంలోని చెరుకూరి వీర్రాజు- సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటరులో మధ్యాహ్నం 12 గంటలకు బహిరంగ సభ, ప్రమాణ స్వీకారం జరుగుతాయని రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రులు, జోన్- కోఆర్డినేటర్లు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఉమ్మడి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, ముఖ్య నేతలు హాజరుకానున్నారని చెప్పారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి బూరుగుపూడి తెదేపా కార్యాలయం నుంచి సభావేదిక వరకు భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడిగా తన ప్రమాణస్వీకారానికి పార్టీ శ్రేణులు తరలిరావలని ఓ ప్రకటన విడుదల చేశారు.

లోఓల్టేజీ నివారణకే సబ్‌స్టేషన్లు: మంత్రి గొట్టిపాటి



టేకిలో సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే వేగుళ్ల తదితరులు

మండపేట, అంగర, న్యూస్‌టుడే: లోఓల్టేజీ సమస్య లేకుండా చూడాలనేదే ముఖ్యమంత్రి ఉద్దేశమని, ఈ సమస్య పరిష్కారానికే సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టామని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. విద్యుత్తు సరఫరాలో 96 శాతం లోపాలు లేని నాణ్యమైన కరెంట్‌ని అందిస్తున్నామని పేర్కొన్నారు. మండపేట పట్టణం, కపిలేశ్వరపురం మండలం టేకిలో రెండు సబ్‌స్టేషన్లను గురువారం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో వినియోగం భారీగా పెరుగుతుందని, అందుకు సన్నద్ధంగా ఉన్నామన్నారు. ఆర్డీఎస్ఎస్ పనులు 55 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో విద్యుత్తు వ్యవస్థ మొత్తం సర్వనాశనమైందన్నారు. ఎక్కడైనా విద్యుదాఘాతంతో చనిపోతే రూ.5 లక్షల నష్టపరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ మండపేట, టేకిలో రూ.5.12 కోట్లతో ఉప కేంద్రాలు నిర్మించినట్లు తెలిపారు. రూ.10.50 కోట్లతో 210 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, ఏఎంసీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ రెడ్డి ప్రసాద్, కోనసీమ జిల్లా ఎస్ఈ రాజేశ్వరి, రామచంద్రపురం ఈఈ కె.రత్నాలరావు, డీఈఈ సీహెచ్ శ్రీధర్, ఏఈ ముని, మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు పాల్గొన్నారు.

అతడు మృత్యుంజయుడు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలుకు చెందిన ఒక వృద్ధుడు గురువారం ఉదయం గణేష్‌చౌక్ కూడలి నుంచి ద్విచక్ర వాహనంపై ఆర్వోబీ వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో చాగల్లు వైపు నుంచి వస్తున్న లారీ అతడ్ని ఆకస్మాత్తుగా ఢీకొని కొంత దూరం వెళ్లింది. ద్విచక్ర వాహనంపై ఉన్న వృద్ధుడు కింద పడి నేలకు అంటుకుని ఉండిపోయాడు. భారీ శబ్దం రావడంతో స్థానికులు వచ్చి లారీ రెండు చక్రాల మధ్య ఇరుక్కుపోయిన అతడ్ని అతి కష్టం మీద బయటకు లాగి ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన అతడు మృత్యుంజయుడని పలువురు పేర్కొన్నారు.



లారీ కింద ఇరుక్కుపోయిన వృద్ధుడిని బయటకు తీస్తున్న స్థానికులు

మంచివే తలకెక్కించుకోవాలి..

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

ఐఎస్‌ఐ శిరస్త్రాణాలతో ప్రాణాలకు రక్ష

ప్రస్తుత పరిస్థితుల్లో ద్విచక్ర వాహనం వాడకం తప్పనిసరి. ఇంట్లోంచి బయటకు వెళ్లాలంటే తక్షణ అవసరమిదే. మనస్సుకు నచ్చిన ద్విచక్ర వాహనాన్ని రూ.లక్షలు పెట్టి కొనేందుకు సిద్ధపడుతున్నా.. రూ.2 వేల లోపు వెచ్చించి మంచి శిరస్త్రాణం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. రోడ్డు ప్రమాదాల్లో మరణానికి శిరస్త్రాణం లేకపోవడానికి తోడు నాణ్యత లేనివి వాడటమూ ఓ కారణమని సంబంధిత అధికారులు చెబుతున్నారు. హెల్మెట్ లేకుండా నడిపితే జరిమానా, ఆపై కేసులు, డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తామని పోలీసు, రవాణా శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నాసిరకం, తక్కువ ధరకు లభిస్తున్న వాటిని మొక్కుబడిగా కొంటున్నా అన్ని సందర్భాల్లోనూ చోదకులను అవి రక్షించలేకపోతున్నాయి. ఐఎస్ఐ మార్క్ హెల్మెట్ ధరించి వాహనం నడపడం శ్రేయస్కరమని కొవ్వూరు మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కేవీ శివప్రసాద్ తెలిపారు.





కవచంగానే కాకుండా..

- ఇది బయటకు కనిపించే కవచమే కాదు. లోపలి పొరలూ మన తలను రక్షించే అంశంలో ప్రధాన భూమిక పోషిస్తాయి.
- గాలి ప్రసరణ, లోపలి వేడి, చెమటను తగ్గించే సౌకర్యాలు వెంటిలేషన్ సిస్టంను సమకూరుస్తుంది.

అధీకృత డీలర్ల వద్దే..

తక్కువ ధరకు వస్తుందనే ఆశతో నాసిరకం హెల్మెట్ కొంటే ప్రమాదాల వేళ ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తుంది. అయితే ప్రస్తుతం ఐఎస్ఐ మార్కుతో అందరూ మోసగిస్తున్నారు. తీసుకున్న సొమ్ముకు బిల్లును ఇచ్చే అధీకృత డీలర్ల వద్ద కొనాలి. బయటే కాకుండా లోపలి నిర్మాణం కూడా సరిగా ఉందో లేదో పరీక్షించాలి.

ఇటువంటివైతే మేలు..

- భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) రూపొందించిన ఐఎస్-4151:2015 శిరస్త్రాణాన్ని ధరించడం శ్రేయస్కరం. ఇది 1500 గ్రాముల బరువు మించదు. అధికంగా బరువు ఉంటే మెడపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది.
- రోజువారీ వినియోగానికి ఫుల్, లోయర్ ఫేస్ కవరయ్యేలా ఉన్నవి మంచివి.సరైన పరిమాణం, బిగువైన చిన్ స్ట్రాప్ ఉండాలి. పగుళ్లున్నాయేమో చూసుకోవాలి.
- మహిళలు వివిధ వర్ణాల్లో ఉండే ఫుల్‌ఫేస్ కవరయ్యేవి, మగవారు ముఖం వరకు అద్దం ఉండి చుట్టూ నాణ్యమైన కవచం ఉండేవి వాడొచ్చు. ద్విచక్ర వాహనంపై కూర్చున్నపుడు తల అటూ ఇటూ వాల్చకుండా నేరుగా ఉండేలా చూసుకోవాలి.

ప్రాణాలను కాపాడేది ఇలా..

- ఫైబర్ గ్లాస్, పాలీ కార్బొనేట్,కంపోజిట్ పదార్థాలతో చేసిన బయట పొర మొదటి దెబ్బను స్వీకరించి పదునైనవి తలలోకి చొచ్చుకెళ్లకుండా అడ్డుకుంటుంది.
- ఈపీఎస్ ప్రమాద సమయంలో మెదడుపై దెబ్బ తీవ్రత తగ్గిస్తుంది.
- దీనిపై మృదువైన పొర కంఫర్ట్ ఫ్యాడింగ్. హెల్మెట్ కదలకుండా చేస్తుంది.
- అలాగే గాలి, దుమ్ము, వర్షం, పురుగుల నుంచి కళ్లను విజర్ రక్షిస్తుంది.
- చిన్‌స్ట్రాప్ బిగువుగా లేకుంటే ఎంత ఖరీదైన హెల్మెట్ అయినా ప్రయోజనం లేదు.

మహాశివరాత్రికి 82 ప్రత్యేక బస్సులు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 15న ఆయా ప్రాంతాల్లోని గోదావరి రేవుల్లో పుణ్యస్నానాలు ఆచరించడానికి, ఆలయాలకు వెళ్లే భక్తుల కోసం జిల్లాలోని నాలుగు డిపోల నుంచి 82 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. షెడ్యూల్ సర్వీసులతోపాటు ఆయా డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. రాజమహేంద్రవరం, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు డిపోల నుంచి పట్టిసీమ, కోటిపల్లి, వంగలపూడి, శ్రీశైలం, రంప, శ్రీశైలం తదితర ప్రాంతాలకు 64 ప్రత్యేక బస్సులు తిరుగుతున్నాయి. వీటి సంఖ్యను 82కు పెంచారు. సాధారణ టికెట్ ఛార్జీతోనే వీటిల్లో ప్రయాణం చేయవచ్చని డీపీటీవో తెలిపారు.

డిపోల వారీగా..

- రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నుంచి 20 ప్రత్యేక బస్సులు కేటాయించారు. కోటిపల్లికి ఆరు, సీతానగరం మండలం వంగలపూడికి అయిదు, శ్రీశైలానికి తొమ్మిది బస్సులు తిప్పనున్నారు.
- గోకవరం నుంచి 12 బస్సులు ఏర్పాటు చేయనున్నారు.
- కొవ్వూరు నుంచి పట్టిసీమకు 30, నిడదవోలు నుంచి పట్టిసీమకు వెళ్లే భక్తులకు 20 చొప్పున ప్రత్యేక బస్సులు తిప్పనున్నారు.

16 నుంచి కాకినాడలో సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు

గాంధీనగర్ (కాకినాడ), న్యూస్‌టుడే: సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు ఈ నెల 16 నుంచి 18 వరకూ కాకినాడ సూర్యకళామందిరంలో జరుగుతాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక మధు తెలిపారు. గురువారం సాంబమూర్తినగర్‌లోని పీఆర్ భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. మధు మాట్లాడుతూ ఈ సమావేశాలకు జాతీయ కార్యదర్శులు కె.రామకృష్ణ, పి.వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యతో పాటు అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మెడికల్ మాఫియాను అరికట్టాలని, ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతూ ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలన్నారు. తోకల ప్రసాద్ అధ్యక్షతన సమావేశంలో జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సభ్యులు పి.సత్యనారాయణ, ఆదినారాయణ, రామకృష్ణ, భవానీ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి పీచు ఉత్పత్తులతో ఆర్థిక పురోగతి

మామిడికుదురు, న్యూస్‌టుడే: కోనసీమలో లభ్యమయ్యే కొబ్బరి పీచుతో వైవిధ్యమైన ఉత్పత్తులను రూపొందించడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన సాధించాలని నాబార్డ్ సీజీఎం ఎం.ఆర్.గోపాల్ అన్నారు. వివిధ జిల్లాలకు చెందిన నాబార్డ్ జనరల్ మేనేజర్‌లు, డీడీఎంల బృందం మామిడికుదురు మండలం పాశర్లపూడిలో మహిళలు తయారు చేస్తున్న పీచుబొమ్మల యూనిట్లను గురువారం పరిశీలించారు. వారికి మంజూరైన రుణాలు, ఉత్పత్తుల ద్వారా పొందుతున్న ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న మార్కెటింగ్ సౌకర్యాలపై ఆరాతీశారు. నాబార్డ్ జిల్లా అధికారి సోమునాయుడు, ఎల్‌డీఎం అభిషేక్‌వర్మ, ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కటికిరెడ్డి గంగాధరం పాల్గొన్నారు.

పత్రిక పఠనంతో విజ్ఞానం..!

'ఈనాడు' ప్రతిభా పాటవ ప్రాంతీయ స్థాయి పోటీలకు విశేష స్పందన

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: 'ఈనాడు' వంటి దిన పత్రికల పఠనంతో విజ్ఞానం పెంపొందించుకోవచ్చని ఎస్‌కేవీటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బీవీ తిరుపణ్యం అన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ ప్రాంతీయ స్థాయి పోటీలు గురువారం రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీడీ డిగ్రీ కళాశాలలో జరిగాయి. చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్, వ్యాసరచన విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రీజనల్‌స్థాయిలో పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తిరుపణ్యం మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు ఇటువంటి పోటీల్లోనూ పాల్గొనాలని సూచించారు. గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన వంటి పోటీలు దోహదపడతాయన్నారు. గౌరవ అతిథిగా హాజరైన రాజమహేంద్రవరం కొవ్వూరు డివిజన్ డీవైఈవో బి.దిలీప్‌కుమార్ మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. వార్తాపత్రికల్లో వచ్చే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివినప్పుడే జ్ఞానం మరింత రెట్టింపవుతుందన్నారు. 'ఈనాడు'లో ప్రచురితమయ్యే చదువు, టెక్నాలజీ, ఆధ్యాత్మిక అంశాలు విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా కళాశాల తెలుగు అధ్యాపకులు పల్లి సుధా, కామర్స్ అధ్యాపకులు కె.నీలకంఠం, తెలుగు విభాగాధిపతి పీవీబీ సంజీవరావు వ్యవహరించారు. వైస్‌ప్రిన్సిపల్ వై.స్వర్ణశ్రీ, కళాశాల కో ఆర్డినేటర్ జి.శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



విజేతలుగా నిలిచిన విద్యార్థులతో ముఖ్య అతిథులు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలు వీరే..

వ్యాసరచన: కె.జ్యోత్స్న శ్రీ 9వ తరగతి (ప్రగతి పాఠశాల), ఆర్.శిశిర 7వ తరగతి (సత్యసాయి గురుకులం), మేఘనశ్రీ 9వ తరగతి (అక్షరశ్రీ). **చిత్రలేఖనం:** ఎ.దీక్షిత వల్లి 9వ తరగతి (సత్యసాయి గురుకులం), సీహెచ్ భవిష్య 7వ తరగతి (శ్రీ గౌతమి), ఆర్.ఇందు 8వ తరగతి (ప్రగతి) **ఉపన్యాసం:** సీహెచ్.జుఅన్న గ్రేస్ 7వ తరగతి (అక్షరశ్రీ), సీహెచ్.మయూఖ 9వ తరగతి (శ్రీ గౌతమి), బి.శ్రావణ్‌నాగ పవన్ 7వ తరగతి (అక్షరశ్రీ). **క్విజ్:** కె.యువతేజ 9వ తరగతి, కె.నిఖిలేష్ 7వ తరగతి (శ్రీగౌతమి), కె.నవ్యశ్రీ 7వ తరగతి (అక్షరశ్రీ)

ఉత్సాహాన్ని పెంచాయి



'ఈనాడు' నిర్వహించిన పోటీల్లో విజయం సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పటి వరకు పాఠశాలస్థాయిలోనే విజయం సాధించాను. ఈ పోటీలు నాలో మరింత ఉత్సాహాన్ని పెంచింది.

- ఆర్.శిశిర 7వ తరగతి, సత్యసాయి గురుకులం

పోటీ పరీక్షలకు దోహదం



ఇటువంటి పోటీలకు సన్నద్ధమవ్వటం వల్ల పోటీ పరీక్షలకు ఏ విధంగా సాధన చేయాలో తెలిసింది. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలి. **-కె.జ్యోత్స్న సుందరి, ప్రగతి**

బెబ్బులిని పట్టుకునేందుకు సాంకేతిక శస్త్రాలు

రంగంలోకి పుణె నిపుణులు



పుణె నుంచి వచ్చిన నిపుణుల బృందంతో కలిసి వివరాలు వెల్లడిస్తున్న సీసీఎఫ్ మూర్తి

ఈనాడు, రాజమహేంద్రవరం: ఆరు రోజులుగా జిల్లాలో సంచరిస్తున్న పులిని పట్టుకునేందుకు రెస్క్యూ బృందం రంగంలోకి దిగింది. పుణె కేంద్రంగా వన్యప్రాణుల సంరక్షణ, పునరావాసం, చికిత్స తదితర విభాగాల్లో విశేష సేలందిస్తూ గుర్తింపు పొందిన 'రెస్క్యూ' సంస్థ నుంచి రెండు ప్రత్యేక వాహనాల్లో అయిదుగురు గురువారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. .

అత్యాధునిక సామగ్రితో

పులిని పట్టుకునేందుకు ఏఐ (కృత్రిమ మేధ) ఉపయోగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పులికి మత్తు ఇంజక్షన్ ఇచ్చేందుకు ఈ బృందంలో అన్ని విభాగాల నిపుణులున్నారు. ● 2007లో పుణె కేంద్రంగా ఏర్పడిన ఈ సంస్థ ఎటువంటి లాభాపేక్ష లేకుండా వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడుతోంది. ఇప్పటివరకు వీరు 230కి పైగా జాతులను సంరక్షించారు. ఆ సంస్థ గణాంకాల మేరకు 2024 వరకు 7,293 వన్యప్రాణులను సంరక్షించి పునరావాసం కల్పించారు.

కెమెరాలు.. ప్రత్యేకతలు

- పులి జాడ కనుగొనేందుకు 25 ట్రాప్ కెమెరాలు వినియోగిస్తున్నారు. ఇది జంతు కదలికలను మెమెరీ కార్డులో నిక్షిప్తం చేస్తుంది.
- ముంబయి నుంచి పది 4జీ కెమెరాలను తెప్పించారు. ఇవి జంతువును క్యాప్చర్ చేసిన వెంటనే కెమెరాకు అనుసంధానం చేసిన ఫోన్లకు ఆ చిత్రాలను, ప్రాంతాల సమాచారాన్ని చేరవేస్తాయి.
- **థర్మల్ డ్రోన్..** చీకటి పడిన తరువాత గమనించేందుకు ఉపకరిస్తాయి. చిత్రం కనిపించకపోయినా.. పులి శరీర ఉష్ణోగ్రతను డ్రోన్‌కు అనుసంధానం చేసి పరిశీలిస్తారు. ఆ ఉష్ణోగ్రతను గుర్తించిన వెంటనే సమాచారం చేరవేస్తుంది.
- **పీటీజడ్ కెమెరాలు:** ప్రస్తుతం పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో మూడుచోట్ల ఏర్పాటు చేసిన ట్రాప్ కేజ్‌లకు అనుసంధానం చేసి అమర్చుతారు. బోనులో పులి చిక్కుకున్న వెంటనే అనుసంధానం చేసిన నంబర్లకు సమాచారం వెళ్తుంది.

బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌కు ఈఎంఐ చెల్లింపులు

మండపేట, న్యూస్‌టుడే: అక్రమ లేఔట్లు, నిర్మాణాల క్రమబద్ధీకరణకు అపరాధ రుసుములను వాయిదా పద్ధతుల్లో చెల్లించేందుకు వెసులుబాటు కల్పించామని టౌన్ అండ్ కంట్రీప్లానింగ్ ఆర్డీ సుబ్బారావు తెలిపారు. గురువారం పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ వినియోగానికి ఆశించిన స్థాయిలో ప్రజలు ముందుకురాకపోవడంతో అన్ని మున్సిపాలిటీల్లో పర్యటించి సమీక్షలు చేపట్టామని వివరించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రీజియన్ పరిధిలో 5 కార్పొరేషన్లు, 34 మున్సిపాలిటీల నుంచి బీపీఎస్‌కు 6,718 దరఖాస్తులు రాగా వీటిలో 512 మాత్రమే అనుమతి పొందాయని పేర్కొన్నారు. వీటి ద్వారా రూ.15 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. అలాగే 6 కార్పొరేషన్ల ద్వారా 1,691 దరఖాస్తులు వస్తే 65 మాత్రమే అనుమతి పొందాయని, వీటి ద్వారా రూ.5.33 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. ఎల్ఆర్ఎస్ పథకంలో యూఎల్‌బీల ద్వారా 15,602 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 5,503 అనుమతిపొందగా రూ.182.47 కోట్ల ఆదాయం లభించిందన్నారు. బీపీఎస్ ద్వారా మార్చి 11 వరకు, ఎల్ఆర్ఎస్ ద్వారా ఏప్రిల్ 24 వరకు గడువుందని సూచించారు. అధిక మొత్తంలో చెల్లించలేనివారు వాయిదాల్లో చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, టీపీవో కడియాల శ్రీరమ్యతో పలు అంశాలపై ఆయన సమావేశమయ్యారు.



మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న ఆర్డీ సుబ్బారావు

లక్ష్మీనరసింహుడి ఆదాయం రూ.56 లక్షలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ.56,10,249 వచ్చిందని ఆలయ ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా దర్శనానికి వచ్చిన భక్తులు వేసిన నగదును తనిఖీ అధికారి రామలింగేశ్వరరావు సమక్షంలో గురువారం లెక్కించారు. మొత్తం రూ.56,10,249తో పాటు 6.66 మిల్లీగ్రాముల బంగారం, 141 గ్రాముల వెండి వస్తువులు, పలు విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఏసీ తెలిపారు.

గ్రామ దుకాణ్‌తో మహిళలకు ఆర్థిక భరోసా

అంతర్వేది, న్యూస్‌టుడే: గ్రామ దుకాణ్‌లతో మహిళలకు ఆర్థిక స్వావలంబన కలుగుతుందని నాబార్డ్ ఏపీ సీజీఎం ఎంఆర్ గోపాల్ అన్నారు. నాబార్డ్ సహకారంతో అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో ఆక్సిజన్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన దుకాణ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడానికి నాబార్డ్ ద్వారా వివిధ వస్తువుల తయారీలో శిక్షణ ఇప్పించడం, వాటికి మార్కెట్ కల్పించడం జరుగుతుందన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు, పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని ఇక్కడ దుకాణ్‌ను ఏర్పాటు చేశామన్నారు. మహిళలు తయారు చేసిన పీచుబొమ్మలు, ఇతర వస్తువులను పరిశీలించారు. వివిధ జిల్లాల అధికారులు సోము నాయుడు, లీడ్‌బ్యాంకు మేనేజర్ వర్మ, ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.



గ్రామ దుకాణ్‌ని ప్రారంభిస్తున్న గోపాల్

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గుండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గుండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

పారంరేటు	133-00
రిటైల్ లైవ్	160-00
డ్రెస్డ్	232-00
స్కిన్‌లెస్	264-00

వ్యాపారాల్లో నష్టం వస్తుందని..

- దొంగగా మారిన వైనం
- నిందితుడి నుంచి 28 వాహనాలు స్వాధీనం

టి.నగర్, న్యూస్‌టుడే: వ్యాపారాల్లో లాభం రావడం లేదని దొంగతనం వృత్తినే ఎంచుకొన్నాడు. చాకచక్యంగా బైక్ దొంగతనాలు ఆరంభించాడు. ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. అతని నుంచి 28 మోడల్ బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశంనగర్ పోలీస్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్‌చార్జి సెంట్రల్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్ వివరాలు వెల్లడించారు. పిఠాపురానికి చెందిన సీతా రామలింగేశ్వరరావు బంగారం వ్యాపారం చేసి, నష్టపోయాడు. ఆ తర్వాత ట్రావెల్స్‌లో పెట్టుబడులు పెట్టినా నష్టమే వచ్చింది. ఖరీదైన బైకులు సులువుగా దొంగతనం చేయడం నేర్చుకొన్నాడు. పోలీసులు స్వాధీనం చేసుకున్న వీటి విలువ సుమారు రూ.23 లక్షలుగా నిర్ధారించారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

92.7 FM Rajamahendravaram — ఈ FM 92.7 Mee FM

ఈఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

ESM/Civilian, Age Limit-Below 45Y, Post- Operation Manager, Area- East,West Godavari Dists. ✆ 8925801859, 8939815415.

Rjy Exports Company need Female Computer Office work. any Degree. Tally Good Salary. KE Exports and Imports. 8919549175

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

కాకినాడ, కూలయిచెరువు, నూకాలమ్మ గుడిదగ్గర 2 షాపులు, పైనఇల్లు E/F 120 గజాలు, APSP ఎదురు ఇందిరాగాంధీ బొమ్మలోపల 100 గజాల స్థలం అమ్మకం 9912130247

LEASE

GENERAL

RJY(రాజమండ్రిలో) Mainroadనందు A/c కల్యాణమండపం అన్ని వ్యాపారాలకు ఉపయోగించుటకు లాంగ్‌లీజుకు ఇవ్వబడును. 9440536803, 9553166666

Vizagలోని Trusted Company కొరకు * Managers (M/F) కావలెను. ఇంటి నుండి Work చేసుకోవచ్చును. Retd./ VRS/ Good Communication Skills ఉన్నవారికి ప్రాధాన్యత. Age: 40+, Any Degree. అధిక ఆదాయం ఆశించేవారు Pl Con: 9440579695 (10 AM to 5 PM).

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 17k ✆ 96406 48899, 9848999183.

JOBS

Wanted Female Telecalers (Must be Married) Qualification any Degree, Age Limit: 25to 45 Years having Experience in Educational Organisations will be preferable. Salary upto: 12,000/-. Working Location: Master Minds College, Rajahmundry. Contact: 9248733370.

హైజా కాలేజీ పటవల, కాకినాడయందు పనిచేయుటకు Tele-Callers కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Contact: 7382315999, 7382456539

Rjy, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 9989876799.

కాకినాడ ఇభ రెడీమేడ్ షోరూమ్‌నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ఫోన్: ✆ 92466 77388, 99089 91239.

Rjy, కాకినాడ, బీమవరంలోప్ర॥కం బ్యాంకుల